నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023 | KARIMNAGAR | పేజీలు : 12 PAGES




ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థులు గంగుల కమలాకర్, వొడితల సతీశ్‌కుమార్, సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, పాడి కౌశిక్‌రెడ్డి

## ఓటేసిన ప్రముఖులు

- కరీంనగర్‌లో మంత్రి గంగుల, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- బూరుగుపల్లిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- అల్లునూరులో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- వీణవంకలో మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

.. 12లో

జిల్లాలో పోలింగ్ శాతం
**69.22**



కరీంనగర్: ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న కలెక్టర్ పమేల సత్పతి

హుజూరాబాద్‌టౌన్: ఇందిరానగర్‌లోని 25వ బూత్ వద్ద సమయంలోపు వచ్చి ఆరు గంటలకు క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు





కరీంనగర్: పోలింగ్ కేంద్రం భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్సున్న సీపీ అభిషేక్ మహంతి

# ముగిసిన సమరం

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- ఉమ్మడి జిల్లాలో సజావుగా ఓటింగ్ • ఉదయం 7 గంటల నుంచే కదిలిన ఓటర్లు
- సమయం ముగిసినా 172 కేంద్రాల్లో బారులు
- పలుచోట్ల కొద్దిసేపు ఈవీఎంల మొరాయింపు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం • ఊపిరిపీల్చుకున్న యంత్రాంగం
- స్ట్రాంగ్ రూముల్లో అభ్యర్థుల భవితవ్యం • ఈ నెల 3న ఓట్ల లెక్కింపు
- గెలుపోటముల అంచనాల్లో నేతలు తలమునకలు
- ఎల్లుండి దాకా ఎదురూచుపులే

.. 2లో

అసెంబ్లీ ఎన్నికల సమరం ముగిసింది. ఇక కౌంటింగ్ మాత్రమే మిగిలి ఉన్నది. గురువారం పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. చెదురుమదురు ఘటనలు మినహా అంతటా ప్రశాంతంగా పూర్తయింది. 12 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా.. కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మంథని నియోజకవర్గంలో నాలుగు గంటల దాకా ఓటింగ్ సాగింది. సమయం దాటినా దాదాపు 172 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరడంతో అదనంగా ఒకటీ రెండు గంటల పాటు కొనసాగించాల్సి వచ్చింది. గతంతో పోలిస్తే ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోనూ పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా.. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో నాలుగు జిల్లాల యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నది. ఓటింగ్ తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచగా, ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపోటముల అంచనాల్లో మునిగి తేలుతున్నారు. ఆదివారం ఓట్ల లెక్కింపు ఉండనుండగా, ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

- కరీంనగర్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

గురువారం సాయంత్రం 5గంటల వరకు నియోజకవర్గాల వారీగా నమోదైన పోలింగ్ శాతం

| నియోజకవర్గం | పోలింగ్ శాతం |
|---|---|
| కరీంనగర్ | 64.17 |
| మానకొండూర్ | 75.12 |
| హుజూరాబాద్ | 70.23 |
| హుస్నాబాద్ | 77.81 |
| చొప్పదండి | 70.25 |
| జగిత్యాల | 73.54 |
| కోరుట్ల | 73.69 |
| ధర్మపురి | 77.5 |
| సిరిసిల్ల | 73.42 |
| వేములవాడ | 78.43 |
| పెద్దపల్లి | 67.01 |
| రామగుండం | 67.21 |
| మంథని | 74.12 |







## ఓటోత్సాహం

జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు ..మధ్యపేజీలో

## రాత్రి వరకూ పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
- బారులు తీరిన ఓటర్లు
- గంట గంటకూ పెరిగిన ఓటింగ్ శాతం
- సైదాపూర్, చిగురుమామిడిలో స్వల్ప ఘర్షణలు
- ఎస్సారార్‌లోని స్ట్రాంగ్ రూమ్‌కు చేరిన ఈవీఎంలు

.. 9లో